వైభవంగా పురప్పాట్ సేవ.. తిరుమంజన మహోత్సవం

పాతగుట్ట ఆలయంలో పురప్పాట్ సేవ నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి5 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి అనుబంధంగా కొనసాగుతున్న పాతగుట్ట లక్ష్మీనర సింహస్వామి క్షేత్రంలో అధ్యయోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం స్వామివారి నిత్య ఆరాధనల అనంతరం పురప్పాట్ సేవ, తిరుమంజన మహోత్సవం, దివ్య ప్రబంధ సేవ కాలం నిర్వహించారు. సాయంత్రం నమ్మాళ్వారు పరమపద ఉత్సవం పాంచరాత్రాగమ శాస్త్రం ప్రకారం జరిపించారు. రుత్విక్కులు, పండితులు సేవల ఎదుట శాస్త్రోక్తంగా పాశురాలను పఠించారు. ఈ వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, డీఈఓ దోర్బల భాస్కర శర్మ, ఆలయ ప్రధానార్చకులు నల్లన్‌ధీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వేంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు. మూడురోజులుగా పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలు నేడు పరిపూర్ణం కానున్నాయి.

సాగు జలాల కోసం కొనసాగుతున్న నిరసన

రాజాపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న రైతు జేఏసీ నాయకులు

రాజాపేట, ఫిబ్రవరి 5 : కాళేశ్వరం జలాలతో గొలుసుకట్టు చెరువులు నింపి సాగునీటిని అందించాలని బుధవారం రాజపేట మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రైతు జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు జేఏసీ మండల కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ మాట్లాడుతూ సాగునీళ్లు అందించే వరకూ పోరాటం సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సట్టు తిరుమలేశ్, చింతల దాసు, బొంగోని ఉప్పలయ్యగౌడ్, రైతులు పాల్గొన్నారు.

ఆడ పిల్లలను బాగా చదివించాలి

బీబీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మొక్క నాటుతున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం సభ్యులు

బీబీనగర్, ఫిబ్రవరి 5 : ఆడపిల్లలను చదివించాలని వారి భవిష్యత్తుకు తల్లిదండ్రులు పునాదులు వేయాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సభ్యులు అన్నారు. జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అధ్వర్యంలో బుధవారం ఆడపిల్లల సంరక్షణపై బీబీనగర్ అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టబోయేది ఆడ, మగ బిడ్డ అయినా సమానమేనని, భ్రూణ హత్యలకు పాల్పడవద్దని సూచించారు. అనంతరం ఆడపిల్లలు పుట్టిన సందర్భంగా జన్మించిన పాప పేరుపై అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు నిఖిత, ఎంటీఎస్ పుష్ప, అంగన్ వాడీ టీచర్ పి. విజయ లక్ష్మి, సహాయకురాలు పి. శారద తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

కొరటికల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసచారి

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి5 : మండలంలోని కొరటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతి రోజూ ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యను అందిస్తున్నారు. విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి 10వ తరగతి పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని పాఠశాల హెచ్ఎం వెంకన్న విద్యార్థులకు సూచించారు.

స్నేహితుల ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం) : సాయిరామ్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి5 : మండల కేంద్రం పరిధిలోని కామునిగూడేనికి చెందిన మద్దెల సాయిరాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. తోటి స్నేహితులు గ్రామంలోని హెల్పింగ్ వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ.57వేలను మిత్రుడు సాయిరామ్‌కు వైద్య ఖర్చుల కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసు శ్రీహరి, రాగటి ఆనంద్, లొడి నాగరాజు, సతీశ్, భాస్కర్, నవీన్, రాజు, మహేందర్, సందీప్, వినయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

కొలనుపాకలోని ప్రభుత్వ భూమిలో జెండాలు పాతుతున్న సీపీఐ నాయకులు

ఆలేరురూరల్, ఫిబ్రవరి5 : మండలంలోని కొలనుపాక గ్రామంలోని సర్వే నంబర్8లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నదని, అందులో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ బుధవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ ఆధ్వర్యంలో జెండాలు పాతి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్క వెంకటేశ్ మాట్లాడుతూ... కొలనుపాకలో చాలా మంది నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలు ఉన్నారని, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వారికి ఇంటిస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకయ్య, రవి, ప్రవీణ్, స్వామి, ఆంజనేయులు, ఉపేందర్, భవాని, సరిత తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల నిరసన

వలిగొండలో ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న మాల మహానాడు నాయకులు

వలిగొండ, ఫిబ్రవరి5: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేస్తే సహించేది లేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నీలం నరేందర్, బుంగ శేఖర్, పూర్మ అంజయ్య, కాశమల్ల శేఖర్, చలిచీమల కృష్ణ, కట్ట సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల చలో హైదరాబాద్ భగ్నం

- ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి5 : ప్రభుత్వం బకాయిపడ్డ బిల్లులను చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచులు బుధవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తలపెట్టారు. హైదరాబాద్‌కు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తుగా మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఆత్మకూర్.ఎం మండలం కొరటికల్ మాజీ సర్పంచ్ కొల సత్తయ్యగౌడ్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కొరె బీరప్ప, బీఆర్ఎస్ నాయకులు యాస ఇంద్రారెడ్డి, కొరె భిక్షపతి, గడ్డం దశరథగౌడ్ తదితరులున్నారు.

మోత్కూరు : మండలంలోని తాజా మాజీ సర్పంచులను బుధవారం హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేసి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో సర్పంచుల యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి రాంపాక నాగయ్య, మండలంలోని తాజా మాజీ సర్పంచులు బత్తిని తిరుమలేశ్, ఎలుగు సోమయ్య, వర్రె శ్రీనివాస్, దండేబోయిన మల్లేశ్ ఉన్నారు.

భూదాన్ పోచంపల్లి : చలో హైదరాబాద్ వెళ్లకుండా మండలంలోని మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో పెద్దగూడెం మాజీ సర్పంచ్ మన్నె పద్మారెడ్డి తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచులు

రాయిపల్లి వాసికి డాక్టరేట్

మల్లేశం

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి5 : మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన ఆదె మల్లేశం కాకతీయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. 'నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏ స్టడీ ఆన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఇట్స్ రికమెండేషన్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సీహెచ్ దినేశ్ కుమార్ పర్యవేక్షణలో మల్లేశం రీసెర్చ్ కొనసాగించారు. దీంతో మల్లేశానికి బుధవారం కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా మల్లేశానికి గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి.. మరో ఇద్దరికి గాయాలు

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 5 : చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామ పరిధిలో జాతీయ రహదారి 65పై బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం మండలం మండపల్లికి చెందిన ఎర్రు ఉదయ్(25) కొన్ని నెలల నుంచి చౌటుప్పల్ మండలం దివీస్ పరిశ్రమలో పని చేస్తున్నాడు బుధవారం తన రూమ్‌మేట్ అయిన ఉపేందర్, రాజేశ్‌తో కలిసి బైక్‌పై యాదగిరిగుట్టకు వెళ్లి తిరిగి వస్తుండగా లింగోజిగూడెం వద్ద జాతీయ రహదారిపై వేగంగా వచ్చిన లారీ నుంచి తప్పించుకోబోయి డివైడర్‌ను ఢీకొట్టారు. దీంతో ఎర్రు ఉదయ్ బైక్‌పై నుంచి పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఉపేందర్, రాజేశ్‌కు కూడా తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ తెలిపారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

వలిగొండ, ఫిబ్రవరి 5 : గుర్తు తెలియని రైలు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని టేకులసోమారం గ్రామ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టేకులసోమారం గ్రామానికి చెందిన నారగోని సైదులు(38) వృత్తి రీత్యా గీత కార్మికుడు. టేకులసోమారం గ్రామ సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో రైల్వే సిబ్బంది మృతదేహాన్ని గుర్తించి రైల్వే అధికారులకు సమాచారం అందించడంతో రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు రైల్వే పోలీసు అధికారి కృష్ణారావు తెలిపారు.

బెల్ట్ షాపుల్లో మద్యం స్వాధీనం

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 5 : మండలంలోని ధోతిగూడెం గ్రామంలో 17 లీటర్ల మద్యం, పిల్లాయిపల్లి గ్రామంలో 6 లీటర్ల మద్యం బెల్ట్ షాపులో విక్రయిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి తెలిపారు.

మిస్సింగ్ కేసు నమోదు

మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన కాసుల శశికాంత్ (23) డిగ్రీ విద్యార్థి జనవరి 28 నుంచి కనిపించడం లేదని, బంధువులు చుట్టుపక్కల వారిని విచారించినా ఆచూకీ లభించలేదని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు భాస్కర్‌రెడ్డి తెలిపారు.

బెల్టు షాప్ నిర్వాహడిపై కేసు నమోదు

చౌటుప్పల్‌రూరల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీలోని అంజన సాయి టౌన్‌షిప్‌లో బుధవారం సాయంత్రం మద్యం అమ్ముతున్న వంకాయలపాటి రామకృష్ణ కిరాణా దుకాణంలో పోలీసులు సోదా చేశారు. రెండు లీటర్ల ఫుల్ బాటిల్స్, పది బీరులు స్వాధీనం చేసుకొని దుకాణం సీజ్ చేశారు. దుకాణాదారునిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి

భువనగిరి అర్బన్/రాజాపేట, ఫిబ్రవరి 5: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ, వరంగల్ –నల్లగొండ –ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన భువనగిరి పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో, అంతకుముందు రాజాపేట మండల కేంద్రంలో యూటీఎఫ్ మండల శాఖ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. విద్యారంగంలో ఖాళీలను భర్తీ చేయాలని, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలం వేతనం ఇవ్వాలని కోరారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, మోడల్ స్కూల్ రాష్ట్ర ప్రధాన బాధ్యులు సిలవేరు మహేశ్, జిల్లా కార్యదర్శులు జీవీ రమణారావు, జి.బాలయ్య, పి.సుదర్శన్‌రెడ్డి, సంగు వనిత, కె.వెంకన్న, ఐ.సంజీవరెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, రాజాపేట మండల అధ్యక్షుడు మధుసూదన్, నాయకులు లెనిన్, మైపాల్‌రెడ్డి,పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ జట్టుకు అభినందనలు

ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న యాదాద్రి జిల్లా కబడ్డీ జట్టు

ఆలేరు టౌన్, ఫిబ్రవరి 5 : ఆదిలాబాద్ జిల్లాలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహిస్తున్న 71వ కబడ్డీ సీనియర్ మెన్ చాంపియన్ షిప్‌లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు ప్రీ క్వార్టర్ ఫైనల్‌లో పెద్దపల్లి జట్టుపై (28/36) 10 పది పాయింట్లతో, మరో మ్యాచ్‌లో ములుగు జట్టుపై (23/55)32 పాయింట్లతో ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది.ఈ సందర్భంగా కబడ్డీ జట్టును బుధవారం కబడ్డీ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ యాదవ్, పీడీ పూల నాగయ్య, గంధమాల కుమార్, చిందం విజయ్‌కుమార్ అభినందించారు. యాదాద్రి జట్టుకు పూల చంద్రకుమార్ కెప్టెన్‌గా, సభ్యులుగా వెంకట్ యాదవ్, లింగస్వామి, వెంకటేశ్, ఆదిత్య, వరుణ్‌గౌడ్, ఆనంద్, అజయ్, శివ, కరుణాకర్, రమేశ్, అశోక్, మేనేజర్‌గా మహేశ్ వ్యవహరించినట్లు పీడీ పూల నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

'కంది పంట నమోదు చేసుకోని రైతులకు అవకాశం కల్పించాలి'

మోత్కూరు, ఫిబ్రవరి 5 : ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించక పోవడం వల్ల కంది పంటను నమోదు చేసుకోలేదని, అలాంటి రైతులకు అవకాశం కల్పించి ప్రత్యేకంగా కొనుగోలు చేయాలని రైతు బంధు సమితి మండల మాజీ కో ఆర్డినేటర్ కొండ సోంమల్లు అన్నారు. మోత్కూరులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైనప్పటికీ వ్యవసాయాధికారులు గ్రామాల్లో రైతులు అవగాహన చేయక పోవడం వల్ల కంది పంటను సాగు చేసిన రైతులు ఎక్కువ మంది పంట నమోదును చేసుకోలేదన్నారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్‌లో కందులు తెచ్చి అమ్ముకోవాలని ప్రయత్నించిన రైతులకు పంట నమోదు కాలేదని వ్యవసాయాధికారులు కొనుగోలు చేయడం లేదని తెలిపారు. దీంతో రైతులు తిరుమలగిరి, జనగామ వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి దళారులకు అమ్ముకోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే సునీత పరామర్శ

కొండాపురంలో రాములు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, ఫిబ్రవరి5 : మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గొనె రాములు (62) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి బుధవారం రాములు మృతదేహం వద్ద నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివరాత్రి రామచంద్రయ్య, తొలిచుక్క రత్నమాంబ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, మాజీ ఎంపీపీ బొరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచులు పోగుల ఆంజనేయులు,
సింగం వెంకటేశ్, సత్యనారాయణ, మేకల బాలకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ కొండ్రా ముత్యాలు, నాయకులు భాస్కర్‌నాయక్, మోతీరాం, యాదగిరి, జహంగీర్, భిక్షపతి తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేయడం తగదు

చౌటుప్పల్ : డప్పులు బహూకరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్

- బీఆర్ఎస్ చౌటుప్పల్ మండలాధ్యక్షుడు నిరంజన్ గౌడ్

చౌటుప్పల్, ఫిబ్రవరి 5 : ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణా మాదిగ నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతులు ప్రదర్శనలో భాగంగా పలువురి మాదిగ సోదరులకు బుధవారం ఆయన డప్పులను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో వర్గీకరణ మీద కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. 30 ఏండ్లుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటాలకు పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవ రెడ్డి, నాయకులు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, తొర్పునూరి నర్సింహ గౌడ్, నలపరాజు రమేశ్, తూర్పింటి యాదయ్య, బొడ్డు పరమేశ్, ఆరుట్ల లింగస్వామి, తొర్పునూరి మల్లేశ్, కానుగు శివ తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు.. వేల గొంతుల ప్రదర్శన వాయిదా

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు యాకరి నర్సింగ్‌రావు

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు యాకరి నర్సింగ్‌రావు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 5 : ఈ నెల 7న నిర్వహించాల్సిన లక్షల డప్పులు.. వేల గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రకటించారని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు యాకరి నర్సింగ్ రావు తెలిపారు. బుధవారం ఆయన పోచంపల్లిలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు శాసన సభ ఆమోదం చేసిన నేపథ్యంలో దానిలో జరిగిన లోపాలను సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రదర్శన తేదీని మళ్లీ ప్రకటించనున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాముకుంట్ల బసవయ్య, నాయకులు శాపాక భిక్షపతి, వంగూరి స్వామి, సిరిపంగి మహేశ్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇండ్లల్లో చోరీ

దొంగలు కింద పడేసిన ఇంటిలోని వస్తువులు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 5 : తాళం వేసిన ఇంట్లో దొంగలు నగదు, బంగారు గొలుసులు చోరీ చేసిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం జలాల్‌పూర్ గ్రామంలో బండ బాల్‌రెడ్డి రెండు రోజుల క్రితం బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లారు. మంగళవారం రాత్రి దొంగలు ఇంటి తాళాలు విరగొట్టి బీరువా పగులగొట్టి రూ.70 వేల నగదు, తులం బంగారం గొలుసును ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన కొయ్యడ భరత్ ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లగా దొంగలు తాళం విరగొట్టి బీరువాలోని తులం చైనును దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి తెలిపారు.

రైతు, కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించాలి

కేంద్ర ప్రభుత్వంపై పలు సంఘాల నిరసన

బడ్జెట్ ప్రతుల దహనం

యాదగిరిగుట్టలో జాయింట్ ట్రేడ్ యూనియన్ నాయకుల ర్యాలీ

భువనగిరిలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి5 : కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఎస్‌కేఎం సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం కార్మికులకు ఉపయోగపడే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, పరిశ్రమ యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో కార్మికులను విస్మరించందని, ధరల పెరుగుదలను నిలువరించే చర్యలు లేవని చెప్పారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, అధిక ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరెటి రాములు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గంధమల్ల మాతయ్య, పుప్పాల గణేశ్ పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

భువనగిరి అర్బన్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల వ్యతిరేక బడ్జెట్‌ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించి ప్రజలందరికీ ఉపయోగపడే బడ్జెట్ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు పిలుపు నిచ్చినారు. భువనగిరి పట్టణంలో బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, బడ్జెట్ వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, వీర్లపల్లి ముత్యాలు, గానబోయిన వెంకటేశ్, కొండాపురం యాదగిరి, సామల శోభన్, సామల భాస్కర్, మాడుగుల స్వామి, జహంగీర్,